విలేకరులు కావలెను

మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను

Cell:9247819181, 8309605189



TITLE Code TEL TEL12230

# మన వార్త

ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA





హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల | ఆదివారం 14 జులై 2024 | పేజీలు : 4 వేల : రూ.2


## కొత్త రేషన్ కార్డుల జాడ ఎప్పుడు...




**మన వార్త** గ్యారంటీలకు రేషన్ కార్డు తప్పనిసరి చేసిన యంత్రాంగం. ప్రభుత్వ సంక్షేమ పథకాలకు దూరమవుతున్న పేదలు.రేషన్ కార్డులు లేక నిరుపేద కుటుంబాలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నాయి. సంవత్సరాల తరబడి కొత్త రేషన్ కార్డులకు నోచుకోక ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలకు దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న పేదలు నోచుకోవడం లేదు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడంతో కొత్త రేషన్ కార్డులు వస్తాయని ఆశించిన పేదలకు ఇంకా ఎదురు చూపులు తప్పడం లేదు. అయితే కాంగ్రెస్ ప్రకటించిన గ్యారంటీల్లో ఒక్కో హామీ అమలు చేసేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తున్నా.. కొత్త రేషన్ కార్డులు జారీ చేసే విషయం మాత్రం ఇంత వరకు స్పష్టత రాలేదు.

## జాబ్ క్యాలెండర్‌కు చట్ట బద్ధత కల్పిస్తాం



**– భర్తీ విధానంపై రేవంత్ కీలక ప్రకటన**

హైదరాబాద్ **మన వార్త** : రాష్ట్రంలో జాబ్ క్యాలెండర్ ప్రకటన ఎప్పుడో క్లారిటీ ఇచ్చారుముఖ్యమంత్రి రేవంత్. ఉద్యోగాల భర్తీకి తీసుకొంటున్న చర్యల పైన స్పష్టత ఇచ్చారు. వచ్చే అసెంబ్లీ సమావేశాల వేదికగా జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తామని రేవంత్ వెల్లడించారు. జాబ్ క్యాలెండర్ కు చట్ట బద్దత కల్పిస్తామని చెప్పారు. 10-50 నిష్పత్తిలోనే ఉద్యోగాల భర్తీ ఉంటుందని రేవంత్ తేల్చి చెప్పారు. వచ్చే మార్చి నెలాఖరు వరకు ఖాళీ అయ్యే అన్ని ఉద్యోగాలను భర్తీ చేస్తామని రేవంత్ వెల్లడించారు. రేవంత్ క్లారిటీ ముఖ్యమంత్రి రేవంత్ ఉద్యోగాల నోటిఫికేషన్ జారీ పైన స్పష్టత ఇచ్చారు. ఇచ్చిన నోటిఫికేషన్ ప్రకారమే ఉద్యోగాల నియమాకం జరుగుతుందని ప్రకటించారు. గత ప్రభుత్వం ఇచ్చినట్లుగానే 1:50 రేషియోలోనే పోస్టుల భర్తీ ప్రక్రియ కొనసాగుతుందన్నారు. 1:100 పిలవాలని కొందరు కోరుతున్నారని చెప్పారు. అలా చేయటానికి తమకు అభ్యంతరం లేకపోయినా..న్యాయస్థానాల్లో సమస్యలు వస్తాయన్నారు. గ్రూపు -1 వ్యవహారం మళ్లీ మొదటికి వస్తుందన్నారు. కొందరు చేస్తున్న దీక్షల పైనా రేవంత్ స్పందించారు. దీక్ష చేసిన వారు ఏ పరీక్ష రాసిన దాఖలాలు లేవని వ్యాఖ్యానించారు. నోటిఫికేషన్లు – భర్తీ పరీక్ష రాయని వారు పరీక్ష వాయిదా వేయాలని దీక్షలు చేస్తున్నారని రేవంత్ అసహనం వ్యక్తం చేసారు. వచ్చే అసెంబ్లీ సమావేశాల్లోనే జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తామని రేవంత్ వెల్లడించారు. జాబ్ క్యాలెండర్ కు ఎక్కడా లేని విధంగా చట్ట బద్దత కల్పిస్తామని స్పష్టం చేసారు. మార్చి నెలాఖరు వరకు అయ్యే ఖాళీల వివరాలు తెప్పించి జాబ్ నోటిఫికేషన్ విడుదల చేస్తామని... షెడ్యూల్ లో చెప్పిన విధంగా ఉద్యోగాల భర్తీ ప్రక్రియ పూర్తి చేస్తామని రేవంత్ స్పష్టం చేసారు. ఇంజనీరింగ్ కళాశాలలకు సాయం చేసేందుకు ప్రభుత్వం సిద్దంగా ఉందన్నారు. ఆ కోర్సులు కొనసాగాలి ఈ సంవత్సరం నుంచి కళాశాలలకు ఫీజు బకాయిలు లేకుండా చూస్తామని రేవంత్ హామీ ఇచ్చారు. కళాశాలల్లో సివిల్, ఎలక్ట్రికల్, మెకానిక్ కోర్సులు ఖచ్చితంగా నడపాలని సూచించారు, కొన్ని కాలేజీలు సివిల్ ఇంజనీరింగ్ ఎత్తివేసే ప్రయత్నాలు చేస్తున్నాయన్నారు. ఈ కోర్సులు లేకపోతే దేశం ప్రమాదాన్ని ఎదుర్కొంటుందని రేవంత్ చెప్పుకొచ్చారు. పక్క రాష్ట్రాలతో మాత్రమే కాకుండా ప్రపంచంతో పోటీ పడే విధంగా విద్యార్థులు తయారు కావాలని రేవంత్ సూచించారు.

## కాంగ్రెస్‌లో చేరిన శేరిలింగపల్లి ఎమ్మెల్యే



జీహెచ్ఎంసీ పరిధిలోని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ తన అనుచరులతో కలిసి హస్తం పార్టీలో చేరారు. జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో సీఎం రేవంత్ రెడ్డి వారికి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఆయనతోపాటు శేరిలింగంపల్లి కార్పొరేటర్ నాగేందర్ యాదవ్, హైదర్‌నగర్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాస్, మియాపూర్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్, చందానగర్ కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి కూడా కాంగ్రెస్‌లో చేరినవారిలో ఉన్నారు. కాగా, అరికెపూడి గాంధీ చేరికతో కాంగ్రెస్‌లో చేరిన బీఆర్ఎస్ ఎమ్మెల్యే సంఖ్య తొమ్మిదికి చేరింది. శుక్రవారం రాత్రి రాజేంద్ర నగర్ ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ కాంగ్రెస్ కండువ కప్పుకున్న విషయం తెలిసిందే. ఇప్పటివరకు ఎమ్మెల్యేలు దానం నాగేందర్, కడియం శ్రీహరి, తెల్లం వెంకట్రావ్, కాలె యాదయ్య, సంజయ్ కుమార్, పోచారం శ్రీనివాస్ రెడ్డి, బండ్ల కృష్ణమోహన్ రెడ్డి బీఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్ పార్టీలో చేరారు.


## బద్రీనాథ్ హైవేపై కొండచరియలు విరిగిపడటంతో..

# నరకయాతన అనుభవిస్తున్న యాత్రికులు...!



**మన వార్త** చార్ ధామ్ యాత్రకు వెళ్ళిన భక్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా బద్రినాథ్ హైవే పై నిరంతరం కొండ చరియలు విరిగిపడడంతో రహదారిని మూసివేశారు. దీంతో యుపీ, బీహార్, ఢిల్లీ, గుజరాత్ తదితర రాష్ట్రాలకు చెందిన ప్రయాణీకులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. కొంతమంది కాలినడకన రోడ్డు దాటడానికి ప్రయత్నిస్తున్నారు.బద్రీనాథ్, హేమకుండ్ సాహిబ్ వెళ్లిన భక్తులు మూడ్రోజులుగా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. హైవేపై కొండచరియలు తొలగించేందుకు తీవ్రంగా ప్రయత్నిస్తున్నాయి రెస్క్యూ టీమ్స్. ఆర్మీ కూడా రంగంలోకి దిగడంతో.. త్వరలోనే రోడ్ క్లియర్ చేసి.. భక్తులకు రవాణా సదుపాయం కల్పించనున్నారు. చార్‌ధామ్ యాత్రలో నరకం చూస్తున్నారు భక్తులు. ఉత్తరాఖండ్ జోషిమఠ్‌లోని బద్రీనాథ్ హైవేపై మంగళవారం కొండచరియలు విరిగిపడటంతో.. మూడ్రోజులుగా నరకయాతన అనుభవిస్తున్నారు యాత్రికులు. శిథిలాల కారణంగా హైవేను క్లోజ్ చేయడంతో.. మూడు వేల మందికి పైగా యాత్రికులు చిక్కుకుపోయారు. చార్ ధామ్ యాత్రలో భాగంగా.. బద్రీనాథ్ నుండి తిరిగి వస్తుండగా.. ప్రమాదం జరగడంతో.. వందలాది మంది యాత్రికులు గురుద్వారాలలో తలదాచుకున్నారు. పర్వత శిథిలాలను తొలగించే పనులు యుద్ధప్రాతిపదికన కొనసాగుతున్నాయి. జోషిమఠ్-బద్రీనాథ్ హైవేపై పెద్ద రాయి రోడ్డుకు అడ్డుగా పడి ఉంది. రాయిని బ్లాస్టింగ్‌తో పగలగొట్టారు.కొండచరియలు తొలగించి యాత్రికులకు రోడ్ క్లియర్ చేసేందుకు ఆర్మీ రంగంలోకి దిగింది. హైవేపై చెత్తాచెదారం కారణంగా శిథిలాలను తొలగించి ప్రత్యామ్నాయ రహదారిని రెడీ చేస్తున్నారు. భారీ ప్రొక్లెయినర్లను తీసుకొచ్చి.. ప్రత్యామ్నాయ రోడ్‌ను సిద్ధం చేసే పనిలో నిమగ్నమయ్యారు అధికారులు. హైవే క్లోజ్ చేయడంతో సిక్కు తీర్థయాత్ర హేమకుండ్ సాహిబ్ మొదటి స్టాప్ అయిన గోవింద్ ఘాట్‌లోని గురుద్వారాలో రెండు వేల మందికి పైగా యాత్రికులు బస చేస్తున్నారు. ఇందులో వేయి మందికి పైగా యాత్రికులు బద్రీనాథ్ యాత్ర నుంచి తిరిగి వస్తున్నారు. హేమకుండ్ నుంచి తిరిగి వచ్చిన 550మంది, బద్రీనాథ్ నుండి తిరిగి వచ్చిన 150 మంది సహా 700 మందికి పైగా యాత్రికులు జోషిమఠ్ గురుద్వారా దగ్గర బస చేస్తున్నారు. జోషిమఠ్‌లో 500కు పైగా చిన్న, పెద్ద వాహనాలు నిలిచిపోయాయి. దీంతో కనీసం.. టూవీలర్స్ అయినా వెళ్లేలా దారి క్లియర్ చేసే పనిలో పడింది ఆర్మీ.చార్‌ధామ్ యాత్రలో భాగంగా%ా% బద్రీనాథ్ సందర్శనకు భారీగా తరలివచ్చారు భక్తులు. మూడ్రోజులుగా హైవే క్లోజ్ కావడంతో.. తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

# తెలంగాణ బీజేపీలో కొత్త చర్చ



శంషాబాద్ **మన వార్త** : శంషాబాద్ వేదికగా తెలంగాణ బీజేపీ విస్తృతస్థాయి సమావేశం జరిగింది. ఈ మీటింగ్‌కి కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్ హాజరయ్యారు. మొత్తం 15తీర్మానాలను ఆమోదించిన కార్యవర్గం నుంచి ఒక్కొక్కరూ తమ అభిప్రాయాలు చెప్పారు. 8 సీట్లలో బీజేపీని గెలిపించిన ప్రజలకు అందరూ ఒకే మాటగా సెల్యూట్ చెప్పారు. అయితే రాష్ట్రంలో పార్టీ బలపడుతుండడం..మరోవైపు కాంగ్రెస్, బీఆర్ఎస్‌పై ఉన్న వ్యతిరేకత వెరసి.. 2028లో తెలంగాణలో బీజేపీదే అధికారం అని అంతా తేల్చారు. ఆ ధీమాకు కొనసాగింపుగా ధర్మేంద్ర ప్రదాన్ చేసిన కామెంట్స్ కొత్త చర్చకు దారి తీశాయి. 2028లో బీజేపీ నుంచి ఓ సామాన్య కార్యకర్తే సీఎం అవుతారని ఆయన క్లియర్ కట్‌గా చెప్పేశారు. పార్టీ కోసం పోస్టర్లు అంటించిన ఓ సామన్య కార్యకర్త సీఎం అవుతారన్నారు. ఇదేదో ఫ్లోలో వచ్చిన డైలాగ్ కాదు. సామాన్య కార్యకర్తలను ఉత్సాహపరచానికి పేపర్‌పై రాసుకొచ్చి చెప్పిన మాటలా కూడా లేదు. కావాలంటే నా మాటగా రాసి పెట్టుకోండి అంటూ ఆగి ఆగి చెప్పారు కేంద్రమంత్రి ధర్మేంద్రప్రదాన్. పోస్టర్లు అంటించిన సామాన్య కార్యకర్తే సీఎం అవుతాడంటూ ధర్మేంద్ర ప్రదాన్ వ్యాఖ్యానించడం ఇప్పుడు తెలంగాణ బీజేపీలో కొత్త చర్చకు దారి తీసింది. కావాలంటే రాసిపెట్టుకోండి అంటూ ధీమాగా చెప్పిన ప్రధాన్ వ్యాఖ్యలపై పార్టీలో సీరియస్‌గానే డిస్కషన్ జరుగుతుంది. మీటింగ్‌లో కావాలనే ఓ సంకేతం, సందేశం ఇచ్చారని కొందరు కార్యకర్తలు అంటున్నారు. ధర్మేంద్ర సందేశం నిజమేనా?.. ఇంతకీ ఎవరా సామాన్య కార్యకర్త అంటూ తెలంగాణ బీజేపీలో ఆసక్తికర చర్చ జరుగుతుంది. ఢిల్లీ నుంచి వచ్చి తెలంగాణ బీజేపీలో అలజడి రేపి వెళ్లారు ధర్మేంద్ర ప్రదాన్. సామాన్య కార్యకర్త సీఎం అవుతారన్న ఆయన వ్యాఖ్యలపై.. ఎవరా వ్యక్తి అని సీనియర్లు, జూనియర్లు గుసగుసలాడుకుంటున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే పార్టీ రాష్ట్ర అధ్యక్షుడిగా ఎవరు ఎంపిక అవుతారో అన్నదానిపై టీ బీజేపీలో తీవ్ర చర్చ జరుగుతోంది. ఇదే సమయంలో 2028లో బీజేపీ సీఎం అంశంపై ధర్మేంద్రప్రధాన్ వ్యాఖ్యలు మరో సీరియస్ డిస్కషన్‌కు తెరలేపాయి.


మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA
epaper
చదవడానికి QR కోడ్‌ను స్కాన్ చేయండి
http://manavaartha.net
MANA VAARTHA


## మోదీ తెలంగాణకు ఏమీ ఇవ్వలేదు



హైదరాబాద్ **మన వార్త** : బీఆర్ఎస్‌లో గెలిచి వేరే పార్టీలో చేరుతున్న వాళ్లను చూసి బాధపడాల్సిన పనిలేదని మాజీ ఎంపీ బోయిన్‌పల్లి వినోద్‌కుమార్ అన్నారు. వాళ్లు అప్పుడు అభివృద్ధి కోసమే బీఆర్ఎస్‌లో చేరుతున్నామని చెప్పారని.. ఇప్పుడు కూడా అదే చెప్పి పార్టీ మారుతున్నారని విమర్శించారు. పార్టీలు మారే ఎమ్మెల్యేలపై ప్రజలు ఆగ్రహంగా ఉన్నారని చెప్పుకొచ్చారు. వాళ్లు తిరిగి వస్తామంటే ప్రజలు రానివ్వరని స్పష్టం చేశారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో బోయిన్‌పల్లి వినోద్‌కుమార్ మాట్లాడుతూ.. త్వరలోనే పార్టీ సమావేశాలు పెట్టుకుందామని.. కొత్తతరం నేతలను కేసీఆర్ ప్రోత్సహిస్తారని చెప్పారు. బీజేపీకి కేంద్రంలో సొంతంగా మెజారిటీ రాలేదని బీఆర్ఎస్ నేత, మాజీ ఎంపీ బోయిన్‌పల్లి వినోద్ అన్నారు. టీడీపీ, జేడీయూ తదితర పార్టీల మద్దతుతోనే కేంద్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటుచేసిందని తెలిపారు. ఏపీ విభజన చట్టంలో ఉన్న అంశాలపై ఇటీవల చంద్రబాబు ఢిల్లీ వెళ్లినప్పుడు ప్రధాని మోదీతో మాట్లాడారని చెప్పారుపదేళ్లుగా అడుగుతున్నా తెలంగాణకు ఏమీ ఇవ్వడం లేదని అసహనం వ్యక్తం చేశారు. ఏపీలో పెట్రో కెమికల్స్ రిఫైనరీ ఏర్పాటుకు తాము వ్యతిరేకం కాదని.. మాకు రావాల్సినవి కేంద్రం ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నిస్తున్నామని బోయిన్‌పల్లి వినోద్‌కుమార్ తెలిపారు. చంద్రబాబుపై కేంద్రం ఆధారపడింది కాబట్టే ఏపీకి పెట్రో, కెమికల్ హబ్ ఇస్తున్నారని.. ఇక్కడ తెలంగాణపై ఆధారపడలేదు కాబట్టే ఏమీ ఇవ్వడం లేదా అని ప్రశ్నించారు. కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ కోసం 30 ఏళ్లుగా పోరాటం జరుగుతున్నా కేంద్రం పట్టించుకోవడం లేదని అసహనం వ్యక్తం చేశారు. అదే మోదీకి ఏపీలో సొంతంగా సీట్లు వచ్చి ఉంటే అక్కడ కూడా ఏమీ ఇచ్చేవాళ్లు కాదని విమర్శించారు. ఏపీలో ప్రాంతీయ పార్టీ గెలిచింది కాబట్టే చంద్రబాబు అడిగినవన్నీ ఇస్తున్నారని అన్నారు. 8 మంది ఎంపీలను గెలిపించినా బీజేపీ తెలంగాణ ప్రజలకు మొండి చేయి చూపిస్తోందని విమర్శించారు.


## అనారోగ్యంతో మృతి చెందిన పోలీస్ జాగిలం



**–నివాళులర్పించిన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్**

**రాజన్న సిరిసిల్ల జిల్లా జూలై 13 (మన వార్త ప్రతినిధి : కోత్వాల్ సాయి ప్రశాంత్)** రాజన్న సిరిసిల్ల జిల్లా హెడ్ క్వార్టర్ లో గత 08 సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తున్న (జర్మన్ షెఫర్డ్) సంతతికి చెందిన పోలీస్ జాగిలం ట్యాంగో అనారోగ్యంతో ఈ రోజు ఉదయం మరణించినది. జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో పోలీస్ అధికారులు , పోలీస్ జాగిలం హ్యాండ్లర్ లక్ష్మణ్ తో కలసి ట్యాంగో పై పుష్పగుచ్ఛాలు వేసి ఘనంగా నివాళులర్పించి ట్యాంగో సేవలు మరువలేనివని సంతాపాన్ని వ్యక్తం చేసిన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ట్యాంగో గత 08 సంవత్సరాల నుండి జిల్లాలో 15 హత్య కేసులలో,84 దొంగతనాలలో మొత్తంగా 99 కేసులలో నిందుతులను , గుర్తించడంలో చాకచక్యంగా వ్యవహరించి విధులు నిర్వహించదని కొనియాడారు. 2017 సంవత్సరంలో ట్యాంగో తన హ్యాండ్లర్ లక్ష్మణ్ తో పాటుగా ఎనిమిది నెలల పాటు ఐఐటిఎ,మొయినాబాద్ నందు బేసిక్ ట్రైనింగ్ పూర్తి చేసుకుని జిల్లాకు కేటాయించగా జిల్లాలో 08 సంవత్సరాలుగా సేవలందించిందని కొనియాడారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ చంద్రయ్య, ఆర్.ఐ లు యాదగిరి, మాధుకర్, రమేష్, రాజా హ్యాండ్లర్ లక్ష్మణ్, డాగ్ స్క్వాడ్ సిబ్బంది, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

## మొక్కలు నాటిన చందుర్తి సిఐ వెంకటేశ్వర్లు..



**వేములవాడ, జూలై 13 (మన వార్త ప్రతినిధి నందు రావు):** రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండల పోలీస్ స్టేషన్ లో 75వ వన మహోత్సవం సందర్భంగా సిఐ వెంకటేశ్వర్లు ఎస్సై, ఇతర పోలీస్ సిబ్బందితో కలిసి మొక్కలను నాటారు. సందర్భంగా మాట్లాడుతూ ఎస్పీ అఖిల్ మహల్ ఆదేశాల మేరకు సుమారు 200 వరకు పూలు పండ్ల మొక్కలను నాటినట్లు తెలిపారు. ప్రతి ఒక్కరు పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని సూచించారు.

## కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్..



**వేములవాడ, జూలై 13 (మన వార్త ప్రతినిధి నందు రావు):** రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్ళపల్లి మండల కేంద్రంలో అర్హులైన 178 మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మీ,షాది ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ప్రభుత్వ విప్,వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా పాల్గొని చెక్కులను పంపిణీ చేశారు.

## అల్వాల్ భాష్యం స్కూల్ లో ఫ్రెషర్స్ డే



**–ఆకట్టుకున్న విద్యార్థుల నృత్యాలు, పాటలు..**

**మల్కాజ్గిరి జిల్లా జులై 13 (మనవార్త ప్రతినిధి: అంతోని)** మల్కాజ్గిరి జిల్లా అల్వాల్ లోని భాష్యం ఉన్నత పాఠశాల లో ఫ్రెషర్స్ డేను ఘనంగా నిర్వహించారు. జెడ్ఈవో మార్కండేయులు, ప్రిన్సిపాల్ అమూల్య,ఫ్రెషర్స్ కు హృదయపూర్వక స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ అమూల్య మాట్లాడుతూ నేటి పోటీ యుగంలో విద్యార్థులు చదువుతోపాటు అన్ని రంగాలల్లో ప్రతిభ చూపాలని సూచించారు. ఐదవ తరగతి నుండి పదవ తరగతి విద్యార్థులు నృత్యాలు, పాటలతో ప్రతిభను కనబరిచారు. వినోదాత్మక కార్యక్రమాలతో అలరించారు. ఫ్రెషర్స్ డేకు హృదయపూర్వక స్వాగతం పలికారు విద్యార్థులు. తమ భవిష్యత్తు లక్ష్యాలను సాధించడానికి కృషి చేయాలని ప్రోత్సహించారు.

## రాజన్నను దర్శించుకున్న మెదక్ ఎంపీ రఘు నందన్ రావు..



**వేములవాడ, జూలై 13 (మన వార్త ప్రతినిధి నందు రావు):**వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన కోడె మొక్కులు చెల్లించుకున్నారు. మెదక్ ఎంపీ రఘు నందన్ రావు. స్వామివారి మండపం లో అర్చకులు ఆశీర్వచనం చేసిన అనంతరం ఆలయ ఏ ఈ ఓ ప్రతాప నవీన్, బి. తిరుపతిరావు, సిరిగిరి శ్రీరాములు లడ్డు ప్రసాదము అందజేశారు,

## నమిలిగుండుపల్లి గ్రామంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



**– కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎంపీటీసీ రంగు వెంకటేశం గౌడ్...**

**వేములవాడ, జూలై 13 (మన వార్త ప్రతినిధి నందు రావు):** వేములవాడ రూరల్ నమిలికొండ పల్లి గ్రామంలో వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆదేశాల మేరకు సిఎంఆర్ చెక్కు ఒకటి గుంటి సత్తవ్వ వి.మౌనిక చెక్కులు అందించడం జరిగింది ఈ చెక్కులు ఇప్పిచ్చిన ఎమ్మెల్యే కి నమిలిగుండుపల్లి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు కార్యక్రమంలో వట్టెంల నమలి గుండు పల్లె మాజీ ఎంపీటీసీ రంగు వెంకటేశం గౌడ్ మాజీ సర్పంచ్ వంగపల్లి మల్లేశం గ్రామ శాఖ అధ్యక్షులు కల్లపల్లి తిరుపతి బుదపట్ల వెంకటేశం సబ్జాన్ సాగర్ మరియు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## వేములవాడ పట్టణం లో వన మహోత్సవం..



**వేములవాడ, జూలై 13 (మన వార్త ప్రతినిధి నందు రావు):** వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా వేములవాడ పట్టణ, రూరల్ పోలీస్ స్టేషన్ లలో అధికారులు, సిబ్బంది తో కలసి మొక్కలు నాటిన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్.ఎస్పీ వెంట ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి, సి.ఐ లు వీరప్రసాద్, శ్రీనివాస్, ఎస్.ఐ లు మారుతి, అంజయ్య, సిబ్బంది ఉన్నారు.

## కామ్రేడ్ రాధక్క సంతాప సభను జయప్రదం చేయండి గోడ పత్రిక ఆవిష్కరణ



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జులై 13 (మన వార్త ప్రతినిధి సిహెచ్ వెంకటేశ్వర్లు)** సిపిఐ ఎంఎల్ సీనియర్ నాయకులు గోదావరి లోయ ప్రతిఘటన ఉద్యమ నిర్మాత కామ్రేడ్స్ చంద్ర పుల్లారెడ్డి(సిపి) జీవిత సహచరి అయినా కామ్రేడ్ రాధక్క సంతాప సభను జూలై 14న వరంగల్ లో నిర్వహిస్తు న్నందున జయప్రదం చేయాలని సిపిఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీ కొత్తగూడెం పట్టణం సీనియర్ నాయకులు ఆలిముద్దీన్, వీ యస్ కుమార్ కొత్తగూడెం పార్టీ శ్రేణులకు విజ్ఞప్తి చేశారు.అమరజీవి కామ్రేడ్ రాదక్క సంతాప సభను జయప్రదం చేయాలని కోరుతూ కొత్తగూడెం#LIWX కార్యాలయంలో పోస్టర్ ఆవిష్కరణ జరిగింది. సిపిఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం జరగనున్న ఈ సంతాప సభకు గంగుల దయాకర్ అధ్యక్షత వహిస్తారని సిపిఐ(ఎం.ఎల్) న్యూడెమోక్రసీ కేంద్ర కమిటీ ప్రధాన కార్యదర్శి సాదినేని వెంకటేశ్వర రావు,రాష్ట్ర నాయకులు కే.గోవర్ధన్, ప్రగతిశీల మహిళా సంఘం జాతీయ కన్వీనర్ వి.సంధ్య,ఐఎఫ్ టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం. శ్రీనివాసు,న్యూడెమోక్రసీ ఏరియా నాయకులు మోకాళ్ల మురళీ కృష్ణ,S\O ప్రధాన కార్యదర్శి ఎలకంటి రాజేందర్,న్యూడేమోక్రసీ జిల్లా నాయకులు బండి కోటేశ్వరరావు, ఏకె ఎంఎస్ రాష్ట్ర నాయకులు బాలరాజు తదితరులు ప్రసంగిస్తారని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో పార్టీ, కార్మిక నాయకులు గండూరి సంజీవరావు, కిరణ్, రఘు, సుల్తాన్, అబ్దుల్ అజీమ్, శైలజ తదితరులు పాల్గొన్నారు.

## పోలీసుల తీరును తీవ్రంగా ఖండించిన తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్




**– మండల అధ్యక్షులు పెర్కా రమాకాంత్**

**కమలాపూర్ జులై 13 (మనవార్త ప్రతినిధి కళ్యాణ్)** కమలాపూర్ మండల కేంద్రంలోని స్థానిక టీజేయు ప్రెస్ క్లబ్ లో జరిగిన సమావేశంలో రమాకాంత్ మాట్లాడుతూ ఉస్మానియా యూనివర్సిటీలో జరుగుతున్న నిరుద్యోగుల నిరసన కార్యక్రమాన్ని కవర్ చేయడానికి వెళ్లిన జీ న్యూస్ రిపోర్టర్ శ్రీ చరణ్ పైన ఉస్మానియా యూనివర్సిటీ పోలీసులు లాఠీలతో దాడి చేయడం హేయమైన చర్య అని అన్నారు. ప్రజా పాలన అందిస్తామన్న కాంగ్రెస్ ప్రభుత్వంలో దాడి జరగడం ఏంటని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పోలీసుల తీరుపై విచారణ జరిపించి రిపోర్టర్ శ్రీ చరణ్ పై దాడి చేసిన పోలీసులపై చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. పోలీసుల లాఠీ దెబ్బలకు స్పృహ కోల్పోయి పడిపోయిన శ్రీ చరణ్ ని పోలీసులు రోడ్డుపై పడేసి వెళ్లిన తీరును ఆయన తప్పు పట్టారు. మళ్లీ ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు తీసుకోని పోలీసులకు ఆదేశాలు జారీ చేయాలని ఈ సందర్భంగా అన్నారు. ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా ఉండే జర్నలిస్టులకు రక్షణగా ఉండాల్సిన పోలీసులే ఈ విధంగా వ్యవహరించడం దారుణమని అయన అన్నారు. ఈ కార్యక్రమం లో పాత్రికేయులు టీజేయు మండల ప్రధాన కార్యదర్శి పెండెం రాజేంద్రప్రసాద్,ఉపాధ్యక్షులు ఎడ్ల నాగరాజు, సహాయ కార్యదర్శి జూపాక విక్రం, కార్యవర్గ సభ్యులు ఎం డి సందాని, పుల్ల సందీప్, పెరుక కళ్యాణ్,ఎర్రం రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ VF కార్పొరేషన్ చైర్మన్ పదవి బాధ్యతల స్వీకరణ



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలై 13 (మన వార్త ప్రతినిధి సిహెచ్ వెంకటేశ్వర్లు)** తెలంగాణ రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ గా నియమితులైన నగారి ప్రీతం పదవీ బాధ్యతలు స్వీకరణ 12 జూలై 2024 హైదరాబాద్ లో జరిగిన ఈ కార్యక్రమంలో అన్ని జిల్లాలనుండి పెద్దఎత్తునచర్మకారులురోడ్‌సైడ్‌చెప్పులు కుట్టేవారు, తెలంగాణ మాదిగ చర్మకారుల సంఘాలMDFఎ కన్వీనర్ కూసపాటి శ్రీనివాస్ మాదిగ ఆధ్వర్యంలో తరలి వచ్చి గజామాలతో శాలువాకప్పి సన్మానిచ్చినారు,వారిని చూసి రాష్ట్ర VF#కార్పొరేషన్ చైర్మన్ ప్రీతం సాధారంగా ఆహ్వానించి తన ఉపన్యాసం లో నేను మీ చర్మకారుల సమస్యలు పరిష్కరిస్త మరియు VF కార్పొరేషన్ ఋణలుఅందిస్తానని లేదర్ పరిశ్రమ భూములల్లో FP# తో మాట్లాడి లేదర్ పరిశ్రమలు నిర్మిస్తానని యావత్ సభలో మాట ఇచ్చినారు.ఈ కార్యక్రమం లో చర్మకారుల రాష్ట్ర నాయకులు గాదె కుమారస్వామి, మోతే స్వామి 'మారపేల్లి పోశెట్టి,చంద్రగిరి శ్యామ్,వడ్డమాని నాగరాజు, యాటసురేష్ వనపర్తి సాయి, వనపర్తి వెంకట్,మోతే వంశీ,పాల్గొని కృతజ్ఞతలు తెలియజేసినారు...

## కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతనాలను నిర్ణయించాలి



**–ఏఐటీయూసీ రీజియన్ కార్యదర్శి యర్రగాని కృష్ణయ్య...**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలై 13 (మన వార్త ప్రతినిధి ఫాల్గుణ)**తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం నూతనంగా ఏర్పాటుచేసిన కనీస వేతనాల సలహా మండలి నూతన చైర్మన్ జనక్ ప్రసాద్ తక్షణమే కాంట్రాక్ట్ కార్మికులకు పెండింగ్ లో ఉన్న కనీస వేతనాలను నిర్ణయించి, అమలకు చర్యలు తీసుకోవాలని,అనేక సంవత్సరాలుగా పెండింగ్ లో ఉన్న కనీస వేతనాలు జీవోలను తక్షణమే రివైజ్ చేయాలని తద్వారా సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులందరికీ ప్రస్తుత ప్రభుత్వంలో కనీస వేతనాలు పెంచి అమలు పరచాలని సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి కొత్తగూడెం రీజియన్ కార్యదర్శి యర్రగాని కృష్ణయ్య డిమాండ్ చేశారు.శుక్రవారం నాడు కార్పొరేట్ లో సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల సమావేశాలను నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అరకొర వేతనాలతో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని, సింగరేణిలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులు ఆశలను నెరవేర్చాలని, కోట్లాది రూపాయలు లాభాలను ఆర్జిస్తున్న సింగరేణి యాజమాన్యం కాంట్రాక్ట్ కార్మికుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించడం సరికాదని విమర్శించారు.ఇప్పటికైనా నూతనంగా ఏర్పడిన కనీస వేతనాల సలహా మండలి చైర్మన్ తక్షణమే వేతనాల పెంపుదలకు చర్యలు తీసుకోవాలని,కనీస వేతనాల కొత్త జీవోలను తీసుకురావాలని పెండింగ్ లో ఉన్న కాంట్రాక్ట్ కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ నాయకులు శివకుమార్, ప్రమీల, సుశీల, స్వరూప, కుమార్, భాగ్య, లక్ష్మి, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## వన మహోత్సవం సందర్భంగా మొక్కలు నాటిన సిరిసిల్ల టౌన్ సీఐ కే.కృష్ణ



**వేములవాడ, జూలై 13 (మన వార్త ప్రతినిధి నందు రావు):**రాజన్న సిరిసిల్ల జిల్లా సిరిసిల్ల టోన్ పోలీస్ స్టేషన్ లో 75వ వన మహోత్సవం సందర్భంగా సీఐ కృష్ణ, ఎస్సై ఇతర పోలీస్ సిబ్బందితో మహిళా పోలీస్ కలిసి మొక్కలను నాటారు. సందర్భంగా మాట్లాడుతూ ఎస్పీ అఖిల్ మహల్ ఆదేశాల మేరకు మొక్కలను నాటడం జరిగింది. ప్రతి ఒక్కరు పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని సూచించారు.

## ప్రజల ఆరోగ్యం పై సంబంధిత అధికారులు దృష్టి సారించాలి



**– భూపతి ప్రవీణ్ బిజెపి మండల ప్రధాన కార్యదర్శి**

**కమలాపూర్ మన వార్త ప్రతినిధి ( జులై 13 )**కమలాపూర్ మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలల్లో విష జ్వరాలు డెంగ్యూ మలేరియాలతో అల్లాడిపోతున్నాయని కమలాపూర్ మండల వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ వైద్యులు ప్రతి పల్లెలల్లో పర్యటనలు చేసి ప్రజల ఆరోగ్యాన్ని పరీక్షించి ఎలాంటి వ్యాధులు రాకుండా నివారణ చర్యలు తక్షణమే చేపట్టాలని బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి భూపతి ప్రవీణ్ అన్నారు. జిల్లా ఉన్నత వైద్యాధికారులు వెంటనే కమలాపూర్ మండలాన్ని సందర్శించి కావలసిన వైద్య సదుపాయాలను డెంగ్యూ కిట్లను డెంగ్యూ పరీక్ష చేసేందుకు సరిపడా సౌకర్యాలను కల్పించాలని పల్లె వైద్యులు ఉదయమే 9 గంటలకు ఆ గ్రామాలకు చేరుకొని నిత్యం వైద్య పరీక్షలు చేస్తూ వీలైనంత ఎక్కువగా మెడికల్ క్యాంపులను నిర్వహిస్తూ అప్రమత్తంతో ప్రజలు విష జ్వరాల బారిన పడకుండా చూడాల్సిన బాధ్యత సంబంధిత డాక్టర్లపై ఉంది కాబట్టి ఉదయమే ఆయా గ్రామాలకు చేరుకొని పరీక్షలు నిర్వహించాలని ఆయన అన్నారు.అదే విధంగా ప్రజల ప్రాణాల పట్ల నిర్లక్ష్యం వహించకూడదని ఒకవేళ అలసత్వం వహిస్తే గ్రామస్థాయి మరియు ఉన్నతాధికారులపై చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేస్తామని పనితీరు బాగలేని వైద్యాధికారుల మీద ఖచ్చితంగా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు.

## స్నేహితుని అంతక్రియలో డప్పు కొట్టిన మాజీ విప్



**మంచిర్యాల్ జులై 13 (మన వార్త ప్రతినిధి)** పట్టణంలోని మూడో జోన్ కు చెందిన అసోసియేట్ ప్రొఫెసర్ గజ్జల లింగయ్య (56) హైదరాబాదులో గుండెపోటుతో గురువారం మృతి చెందాడు. శుక్రవారం ఆయన అంత్యక్రియలను స్వగ్రామమైన మందమరిలో కుటుంబ సభ్యులు నిర్వహించారు. ఈ అంత్యక్రియలో లింగయ్య స్నేహితుడు మాజీ విప్ నల్లాల ఓదెలు పార్దివదేహం వద్ద నివాళులర్పించారు. అయన సతీమణి జెడ్పి చైర్ పర్సన్ నల్లాల భాగ్యలక్ష్మి దండ వేసి నివాళులర్పించారు. అంత్యక్రియలలో పాల్గొన్న మాజీవి పాడే మోసి డప్పు కొట్టారు. లింగయ్య తో తనకు ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. తాను నేలకొల్పిన పాఠశాలలో ఇంగ్లీష్ టీచర్ గా విద్యార్థులకు విద్యాబోధన అందించి మంచి ఫలితాలు సాధనకు కృషి చేశాడని ఆయన స్మరించుకున్నారు. అంత్యక్రియలు పూర్తయ్యే వరకు అక్కడే ఉన్నారు. లింగయ్య పని చేస్తున్న సిద్ధార్థ కాలేజీ లెక్చరర్లు, తదితర ఫ్యాకల్టీ, స్నేహితులు కూడా పెద్ద సంఖ్యలో అంత్యక్రియలకు హాజరయ్యారు. తనతో ఉన్న అనుబంధాన్ని కూడా గుర్తు చేసుకున్నారు. ఆయన అకాల మరణం పట్ల స్నేహితులు చింతించారు. వృత్తి పట్ల మౌనం పాటించారు. కుటుంబ సభ్యులను ఓదార్చారు. అంత్యక్రియల్లో పాల్గొన్న చాలామంది డప్పు కొట్టిన హోదాలకు ఉన్న స్నేహాన్ని ఉన్న అనుబంధాన్ని చర్చించుకున్నారు. ప్రముఖ కవి రచయిత సుందిళ్ల రాజయ్య, మృతుని స్నేహితులు జాగేటి పోషం, లింగయ్య శ్రీనివాస్ సింగరేణి డిఈ సి మల్లయ్య , ఆర్టీవో శ్రీనివాస్. జి లింగయ్య, తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ



**గంభీరావుపేట జూలై 13 మన వార్తా ప్రతినిధి** గంభీరావు పేట మండల కేంద్రంలో శనివారం రోజున ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ చేతుల మీదుగా గంభీరావుపేట మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను సిరిసిల్ల నియోజకవర్గం ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి తో కలిసి పంపిణీ చేశారు అనంతరం ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ.రైతు భరోసా కోసం ప్రజాభిప్రాయ సేకరన చేస్తున్నాంఅనిగతంలో మాదిరిగా కాకుండా ప్రజల అభిప్రాయం సేకరించాలి అని.. వ్యవసాయం చేసే వారికే రైతు భరోసా అందించాలని రైతు సంఘాల నుండి అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారుఅని.రాబోయే రోజుల్లో కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల తో పాటు తులం బంగారం కూడా ఇస్తాం అని ఇచ్చిన హామీలు నెరవేరుస్తాం. ఇచ్చిన మాటకు కట్టిబడి ఉంటాం అని9వ ప్యాకేజీ పనులు పూర్తి చేస్తాం. ఎగువమానేరు కు గోదారి నీళ్లు తెస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్ డీ ఓ రమేష్, తహశీల్దార్ భూపతి, కాంగ్రెస్ నాయకులు కే కే మహేందర్ రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు హమీద్ , కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు తిరుపతి, రాష్ట్ర బీసీ అధికార ప్రతినిధిపర్ష హన్మండ్లు, మేజర్ గ్రామపంచాయతీ జి సర్పంచ్ కటకం శ్రీధర్ పంతులు గ్రామ శాఖ అధ్యక్షులు పాపా గారి రాజు గౌడ్ ఓరుగంటి నర్సింలు, అజ్మీర భాస్కర్, మేడ భాస్కర్, అంజాగౌడ్, పంతం సురేష్, గంగి స్వామి, అజాం, వంగ శ్రీనివాసరెడ్డి ,అక్క పెల్లి బాలయ్య, దిశెట్టి రాజశేఖర్, గౌరీ శంకర్, జంగం రాజు తో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ఓ నెగిటివ్ రక్తం అవసరమైతే ఇచ్చేందుకు సిద్ధం



**సిరిసిల్ల జూలై 13 (మన వార్త ప్రతినిధి: కోత్వాల్ సాయి ప్రశాంత్)** సిరిసిల్ల జిల్లా ఆస్పత్రిలో రోగులకు అవసరమైతే తన ఓ నెగిటివ్ రక్తము అందించేందుకు సిద్ధంగా ఉన్నానని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ప్రకటించారు. తనది ఓ నెగటివ్ బ్లడ్ గ్రూప్ అని తెలిపారు.రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని జిల్లా ప్రభుత్వ దవాఖానను కలెక్టర్ శనివారం సాయంత్రం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా దవఖానలోని ఎమర్జెన్సీ వార్డులు, బ్లడ్ బ్యాంక్, ఐ సి యు, మెటర్నిటీ వార్డ్, ఎస్ ఎన్ సి యు, ఆపరేషన్ థియేటర్లు మిగతా విభాగాలను పరిశీలించి వైద్యులతో మాట్లాడారు. ఏమేమీ ఇబ్బందులు ఉన్నాయో అడిగి తెలుసుకున్నారు. బ్లడ్ బ్యాంకులో రక్తం విలువలపై హారా తీశారు. అత్యవసర పరిస్థితుల్లో రోగులకు అవసరమైతే తన రక్తము అందిస్తానని కలెక్టర్ తెలిపారు. అనంతరం ఆయా విభాగాల్లోని రిజిస్టర్ లను తనిఖీ చేశారు. ఈరోజ విధుల్లో ఎంత మంది డాక్టర్లు ఉన్నారో అడిగి తెలుసుకున్నారు. సీజనల్ వర్షాకాలం నేపథ్యంలో సీజనల్ సంబంధించి అన్ని మందులు అందుబాటులో ఉంచుకోవాలని పరిసరాల పరిశుభ్రత వ్యక్తిగత పరిశు భ్రత పై రోగులకు అవగాహన కల్పించాలని సూచించారు. ఐ .సి.యు,ఎస్ ఎన్ సి యు లోనీ ఇబ్బందులను కలెక్టర్ దృష్టికి వైద్యులు తీసుకెళ్లారు దీనికి కలెక్టర్ సానుకూలంగా స్పందించారు. జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి లో నీటి సమస్యపై రోగులు తెలుపగా, వాటిని పరిష్కరిస్తామని కలెక్టర్ పేర్కొన్నారు. ఇక్కడ ఆర్ఎం ఓ సాయికుమార్, వైద్యులు వినత, నికిత, నర్సులు వైద్య సిబ్బంది ఉన్నారు.

## కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ విప్




**రాజన్న సిరిసిల్ల ,జులై 13 (మన వార్తా ప్రతినిధి )** రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని లక్ష్మీ మల్లారెడ్డి కన్వెన్షన్ హల్ లో ఎల్లారెడ్డి పేట,వీర్నపల్లి మండలాల పరిధిలోని అర్హులైన 151 మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మీ/షాది ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ప్రభుత్వ విప్,వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా పాల్గొని చెక్కులను పంపిణీ చేశారు.

## ఆల్ఫోర్స్ లో ఘనంగా మెహందీ వేడుకలు



హుజురాబాద్ పట్టణంలోని ఆల్ఫోర్స్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో మెహెంది వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాఠశాలలోని విద్యార్థులు వివిధ డిజైన్లలో మెహందీ పెట్టుకొని పెట్టుకొని ప్రదర్శించారు. మెహందీ పెట్టుకున్న విద్యార్థుల పిల్లల చేతులు ఎర్రబడి చూపర్లను ఎంతగానో ఆకట్టుకుంది. ఈ కార్యక్రమానికి హాజరైన ఆల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ నరేందర్ రెడ్డి మాట్లాడుతూ భారతీయ సంప్రదాయం పండుగలో మెహందీ పాత్ర చాలా ముఖ్యమైందని అన్నారు. మెహందీ లేకుండా మన భారత దేశంలో ఎలాంటి శుభకార్యాలు నిర్వహించుకోరని గుర్తు చేశారు.మన భారత దేశ ఆచారాలపై ఆసక్తిని పెంపొందించాలని ఉద్దేశంతో ఆల్ఫోర్స్ విద్యాసంస్థల్లో విద్యార్థులచే వివిధ డిజైన్లు పెట్టుకున్న మెహందీ మన సంస్కృతి సాంప్రదాయాలకు గుర్తు చేసే వేడుకలు చేయడం సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థినిలు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన వైద్యం అందించాలి



**కమలాపూర్ జులై 13 (మనవార్త ప్రతినిధి కళ్యాణ్)** ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన వైద్యం అందించాలి. ఆసుపత్రిలో డెలివరీల సంఖ్య పెంచాలి హుజరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. శనివారం కమలాపూర్ ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులతో సమీక్ష నిర్వహించిన హుజురాబాద్ నియోజకవర్గం ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో నిరుపేద కుటుంబాలకు మెరుగైన వైద్యం అందించాలని ఉద్దేశంతో తెలంగాణ రాష్ట్ర తొలి సీఎం కేసీఆర్ ప్రభుత్వ ఆసుపత్రులకు పెద్దపీట వేశారని పేర్కొన్నారు. గత ప్రభుత్వంలో ప్రభుత్వ ఆసుపత్రిలో డెలివరీ అయిన ఆడబిడ్డకు మగ బిడ్డ పుడితే 12000 ఆడబిడ్డ పుడితే 13000 తో పాటు కెసిఆర్ కిట్టు ను ఇవ్వడం జరిగింది గడిచిన ఆరు నెలల నుండి కాంగ్రెస్ ప్రభుత్వం ఇవ్వటం లేదని వాపోయారు. ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులు అందుబాటులో ఉంటూ ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే నిరుపేదలకు రోగులకు మెరుగైన వైద్యంతోపాటు ప్రభుత్వ ఆసుపత్రి పై నమ్మకం కలిగేలా వైద్య సేవలు అందించాలని డాక్టర్లకు సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రతినెల 15 నుండి 20 డెలివరీ అయ్యేలా చూడాలని డాక్టర్స్ ని కోరారు. ప్రభుత్వ ఆసుపత్రిలో గైకాలజిస్ట్ ఉన్నాడని గ్రామాల్లో ప్రజలకు తెలిసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రి పై అపనమ్మకం పోవాలంటే డాక్టర్లు తో పాటు ఆసుపత్రి స్టాప్ సమయానికి రావాలని లేకపోతే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రతి నెల ఒకసారి అకస్మతిగా తనిఖీ చేయడం జరుగుతుందని వారికి తెలియజేశారు. తనిఖీకి వచ్చినప్పుడు సమయానికి రాని వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎక్కువ ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చేది నిరుపేద కుటుంబాలకు చెందిన వారు కాబట్టి వచ్చిన రోగులకు మెరుగైన వైద్యం అందించి వారికి అన్ని సౌకర్యాలు కల్పించి వారికి నమ్మకం కలిగించాలని కోరారు రాజకీయాలకతీతంగా నిరుపేదలకు వైద్యం అందించే విషయంలో రాజీ పడేది లేదని ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. నేరుగా ఆసుపత్రిలో ఉన్న ప్రతి ఒక పేషంట్ వద్దకు వెళ్లి వైద్య సదుపాయాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఏమైనా సమస్య ఉంటే తమ వద్దకు తెలియజేయాలని వారికి సూచించారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు డాక్టర్లు స్టాప్ పాల్గొన్నారు.

## నాచారం దేవాలయంలో భక్తుల రద్దీ



**గజ్వేల్ జులై 13(మన వార్త ప్రతినిధి జీ మురళి)** సిద్దిపేట జిల్లా వర్గల్ మండలం నాచారం శ్రీ లక్ష్మి నరసింహ స్వామీ దేవాలయం లో శనివారం భక్తులు పెద్ద సంఖ్యలో స్వామివారిని దర్శించుకున్నారు స్వామి వారి కళ్యాణం మరియు సామూహిక సత్యనారాయణ వ్రతం లో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆలయ కార్యనిర్వహణ అధికారి శ్రీమతి అన్నపూర్ణ మాట్లాడుతూ నాచారం దేవాలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని అన్నారు

## మృతుని కుటుంబానికి లయన్స్ క్లబ్ చేయూత....



**గజ్వేల్ జులై 13(మన వార్త ప్రతినిధి జీ మురళి)** సిద్దిపేట జిల్లా రాయపోల్ మండలం ఆరేపల్లి గ్రామంలో ఇటీవల మరణించిన గోధ రాజయ్య కుటుంబాన్ని లయన్స్ క్లబ్ ఆఫ్ గజ్వేల్ స్నేహ అధ్యక్షులు మల్లేశం గౌడ్, ట్రెజరర్ దొంతుల సత్యనారాయణ శనివారం మృతుని కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపి 50 కిలోల బియ్యం నెలకు సరిపడా నిత్యావసర వస్తువులు అందజేశారు

## ప్రొఫెసర్ లింగయ్య కుటుంబ సభ్యులను పరామర్శించిన చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి



**మంచిర్యాల్ జులై 13 (మన వార్తా ప్రతినిధి )** పట్టణంలోని మూడో జోన్ కు చెందిన గజ్జల లింగయ్య (57) హైదరాబాదులో గుండెపోటుతో మృతి చెందారు. గురువారం కళాశాలకు వెళ్లేందుకు తన రూమ్లో దుస్తులు వేసుకుంటుండగా ఒక్కసారిగా కింద పడిపోయాడు. విద్యార్థులు గమనించి సహచర లెక్చరర్లకు సమాచారం అందించారు. వెంటనే వారు అందుబాటులో ఉన్న వైద్యశాలకు తీసుకెళ్లేసరికి వైద్యులు గుండెపోటుతో మృతి చెందినట్లు నిర్ధారించారు. అక్కడనుండి మృతదేహాన్ని మందమరిలోని అయిన నివాసానికి తరలించారు. శుక్రవారం నిర్వహించిన అయిన అంతక్రియలో అయిన స్నేహితులు సిద్ధార్థ కళాశాల లెక్చరర్లు అంతక్రియలలో పాల్గొన్నారు. అంతకుముందు అయిన పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. స్థానిక పాలవాగులోని స్మశాన వాటిక వద్ద అంత్యక్రియలు పూర్తయ్యే వరకు అక్కడే ఉన్నారు. ప్రొఫెసర్ గజ్జల లింగయ్య మృతి చెందిన విషయం తెలుసుకున్న చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి లింగయ్య కుటుంబ సభ్యులని ఓదార్చారు. ఎమ్మెల్యే ను చూసి కంటతడి పెట్టుకున్న వారికి ధైర్యం చెప్పారు. అంతకుముందు లింగయ్య పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆ కుటుంబానికి సానుభూతి సంతాపం తెలిపారు. లింగయ్య సోదరుడు సీనియర్ పాత్రికేయుడు చందర్ ను ధైర్యంగా ఉండాలని చెప్పారు. ఆయన వెంట సీనియర్ పాత్రికేయుడు ఎండి మునీర్ మరియు స్థానిక కాంగ్రెస్ నాయకులు దుర్గం నరేష్ నేత, సుదర్శన్ గుడ్ల రమేష్ మహంత్ అర్జున్ కుమార్ మంద తిరుమలరెడ్డి సంగి సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## ఇల్లంతకుంటలో ఘనంగా ఆషాడ మాస గోరింటాకు మహోత్సవం...




**ఇల్లంతకుంట,జులై 13 (మన వార్త ప్రతినిధి )** కరీంనగర్ జిల్లా ఇల్లంతకుంట మండల కేంద్రంలో భాగంగా అన్నపూర్ణ ఆర్యవైశ్య సేవా సంస్థాన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆషాడ మాస గోరింటాకు మహోత్సవంలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని ప్రతి ఒక్కరూ వారి చేతులకు గోరింటాకు పెట్టుకుని ఆనందోత్సాహాల మధ్య ఆషాడ మాస గోరింటాకు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చేతినిండా గోరింటాకు పెట్టుకునే మహిళలకు కష్టాలు ఉండవని పురాణాలు చెబుతున్నాయని ప్రతి ఒక్కరం చూస్తున్నాం అన్నారు. అదేవిధంగా మహిళా భక్తులు కేశవపట్నం భక్త బృందముతో కలిసి గీతా మరియు లలితా పారాయణం నిర్వహించారు. భజన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అన్నపూర్ణ ఆర్యవైశ్య సేవా సంస్థాన్ కార్యవర్గ సభ్యులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.



## పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

**హనుమకొండ,జులై 13 (మన వార్త ప్రతినిధి )** హనుమకొండ పట్టణంలోని తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ బిల్డింగ్, హన్మకొండ కలెక్టర్ ఆఫీసు ప్రాంగణంలో పర్యావరణ పరిరక్షణ ఐక్య వేదిక వరంగల్ ఆధ్వర్యంలో విస్తృత సాయి సమావేశాన్ని నిర్వహించారు. అనంతరం అధ్యక్షులు పురుషోత్తం మాట్లాడుతూ... పర్యావరణ కాలుష్యంలో భాగమైన సింగిల్ యూజ్ ప్లాస్టిక్ సంచుల నివారణకు చర్యలు తీసుకోవాలన్నారు. మూడు సంవత్సరాలకు ఒకసారి సెప్టిక్ ట్యాంకులు క్లీనింగ్, ప్రతి ఇంట్లో ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవాలన్నారు.సంస్థ ప్రతినిధులు పుల్లూరి సుధాకర్, అనితారెడ్డి, పాలక మండలి సభ్యులుగా ఎంపికైన వారిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు పి.రవిబాబు, ప్రధాన కార్యదర్శి టి.శ్రవణ్ కుమార్, కోశాధికారి వి.సుధాకర స్వామి, మండల జాయింట్ సెక్రటరీ మండల పరుశరాములు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు రాజ్ కుమార్, దామోదర్, వి.శ్రీనివాస్, జి.నరేష్, ఐ.నాగేశ్వరరావు, దేవాచారి, షిరాజుద్దీన్, ప్రొఫెసర్ పద్మ,కె.కవిత, ప్రొఫెసర్ కేశవరావు, ప్రొఫెసర్ సి.బి.రామారావు, ఉమామహేశ్వర రావు, రాజగోవిందు, కమలాకర్ స్వామి, ఉప్పలయ్య, బిల్ల మహేందర్, కె.ప్రకాష్, వెంకటస్వామి పాల్గొన్నారు.

# లవ్ సాంగ్ ఆఫ్ ది ఇయర్ సున్ చెలియా..



**మన వార్త** రొమాంటిక్, ఫ్యామిలీ ఎంటర్టైనర్ జోనర్లతో వచ్చే సినిమాలు ప్రేక్షకుల అనుభూతిని బూస్ట్ చేయడానికి చార్ట్బస్టర్ ఆల్బమ్లు అవసరం. ఈ జోనర్ చిత్రాలు ఇంపాక్ట్ క్రియేట్ చేయడంలో మ్యూజిక్ కీలక పాత్ర పోషిస్తుంది. 'డార్లింగ్' సినిమా విడుదలకు ముందే మ్యూజికల్ హిట్గా మారింది. ప్రైమ్షో ఎంటర్టైన్మెంట్ కె నిరంజన్ రెడ్డి, శ్రీమతి చైతన్య నిర్మించిన ఈ చిత్రానికి అశ్విన్ రామ్ దర్శకత్వం వహిస్తున్నారు. ఈ సినిమాలోని మొదటి రెండు పాటలు సూపర్ డూపర్ హిట్ అయ్యాయి. తాజాగా మేకర్స్ శుక్రవారం థర్డ్ సింగిల్ 'సున్ చెలియా..'ను రిలీజ్ చేశారు. మొదటి రెండు పాటలు ప్రియదర్శి, నభా నటేష్ల సోలో నెంబర్లు కాగా, మూడవ పాట ఇద్దరూ కలసి అలరించిన డ్యూయెట్. వివేక్ సాగర్ ఈ పాటని ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్న లవ్ సాంగ్ ఆఫ్ ది ఇయర్గా చాలా బ్యూటీఫుల్గా కంపోజ్ చేశారు. అద్భుతమైన ఆర్కెస్ట్రేషన్తో ఈ పాట మెస్మరైజ్ చేస్తోంది. వివేక్ మ్యూజిక్ సాంగ్ మూడ్కి పర్ఫెక్ట్. కాసర్ల శ్యామ్ లిరిక్స్ లవ్లీగా ఉండగా, అనురాగ్ కులకర్ణి వోకల్స్ ఎక్స్ప్రెసివ్గా ఉన్నాయి. ఈ పాట లీడ్ పెయిర్ ప్రియదర్శి, నభా నటేష్ల లవ్లీ జర్నీని అద్భుతంగా ప్రజెంట్ చేస్తోంది. ఈ పాటలో వీరిద్దరూ స్పార్క్లింగ్ కెమిస్ట్రీని షేర్ చేసుకున్నారు. ఈ పాట ఇన్స్టంట్ ఇంప్రెషన్ని క్రియేట్ చేస్తోంది. థియేట్రికల్ రిలీజ్కి ముందే ఇది చాలా పాపులర్ అవుతుంది. ఈ సినిమా ఈ నెల 19న విడుదల కానుంది అని చిత్ర బృందం తెలిపింది.

## జింబాబ్వే పై భారత్ 10 వికెట్ల తేడాతో

# భారీ విజయం




**మన వార్త** భారత్, జింబాబ్వే జట్ల మధ్య జరిగిన నాలుగో టీ20 మ్యాచ్ లో భారత ప్లేయర్లు రెచ్చిపోయి ఆడారు. దీంతో భారత్ 10 వికెట్ల తేడాతో భారీ విజయం సాధించింది.ఈ మ్యాచ్ లో మొదట టాస్ గెలిచిన భారత్ బౌలింగ్ ఎంచుకోవడంతో మొదట బ్యాటింగ్ చేసిన జింబాబ్వే జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి 152 పరుగులు చేసింది. అనంతరం 153 పరుగుల లక్ష్యంతో చేజింగ్ కు దిగిన భారత ఓపెనర్లు జైస్వాల్, గిల్ జింబాబ్వే బౌలర్లపై మెరుపు దాడి చేశారు. ఫోర్లు సిక్సర్లతో బౌలర్లపై రెచ్చిపోయిన జైస్వాల్ కేవలం 53 బంతుల్లో 13 ఫోర్లు, 2 సిక్సర్లతో 93లి పరుగులు చేశాడు. అలాగే మరోపక్క కెప్టెన్ గిల్ 39 బంతుల్లో 6 ఫోర్లు, రెండు సిక్సర్లతో అర్ధ సెంచరీ(58లి) చేసుకున్నాడు. దీంతో భారత ఓపెనర్లు ఇద్దరే జింబాబ్వే నిర్దేశించిన 153 పరుగుల లక్ష్యాన్ని కేవలం 15.2 ఓవర్లలోనే చేదించి విజయం సాధించారు. దీంతో భారత్ టీ20 సిరీస్ ను 1-3 తేడాతో కైవసం చేసుకుంది.

# రామ్చరణ్ సినిమాలో పవర్ఫుల్ రోల్



'**మన వార్త** ఆర్ఆర్ఆర్' చిత్ర గ్లోబల్ సక్సెస్ రామ్ చరణ్కు ప్రపంచవ్యాప్తంగా ఫేమ్ తెచ్చింది. 'ఉప్పెన'తో బ్లాక్ బస్టర్ అందుకున్న దర్శకుడు బుచ్చిబాబు సానా. ఈయన దర్శకత్వంలో రామ్చరణ్ తన 16వ సినిమా చేయనున్నారు. పాన్ ఇండియా ప్రొడక్షన్ హౌస్ మైత్రి మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ సమర్పణలో వృద్ధి సినిమాస్ బ్యానర్పై భారీగా తెరకెక్కుతున్న ఈ చిత్రంతో వెంకట సతీష్ కిలారు గ్రాండ్గా ఫిల్మ్ ప్రొడక్షన్లోకి ఎంట్రీ ఇస్తున్నారు. ఈ క్రేజీ పాన్ ఇండియా ప్రాజెక్ట్లో పలు భాషలకు చెందిన ప్రముఖ నటీనటులు కనిపించనున్నారు. కన్నడ సూపర్ స్టార్ శివ రాజ్కుమార్ ఈ సినిమాలో నటిస్తున్నట్టు టీమ్ అధికారికంగా ప్రకటించింది. ఈ చిత్రంలో వెరీ పవర్ ఫుల్ రోల్ పోషించడానికి ఆయన సైన్ చేశారు. ఈ విషయాన్ని శుక్రవారం శివ రాజ్కుమార్ పుట్టినరోజు ప్రత్యేక సందర్భంగా మేకర్స్ తెలిపారు. ఈ న్యూస్తో అటు రామ్చరణ్, ఇటు శివ రాజ్కుమార్ అభిమానులు ఫుల్ ఖుషీలో ఉన్నారు. డిఫరెంట్ కాన్సెప్ట్తో రూపొందిన 'ఉప్పెన' చిత్రంతో దర్శకుడు బుచ్చిబాబు సాన అత్యద్భుతమైన సక్సెస్ అందుకున్నారు. ఆయనతో రామ్చరణ్ సినిమా చేస్తున్నారనగానే సర్వత్రా భారీ అంచనాలు ఏర్పడ్డాయి. ఆ అంచనాలకు తగ్గట్టుగా ఈ చిత్రాన్ని పాన్ ఇండియా స్థాయిలో ప్రేక్షకుల్ని మెస్మరైజ్ చేసేందుకు మేకర్స్ రంగం సిద్ధం చేస్తున్నారు అని చిత్ర యూనిట్ తెలిపింది.

# సర్దార్గా మరోసారి వస్తున్న కార్తీ..



**మన వార్త** టాలీవుడ్ లో మంచి మార్కెట్ ఏర్పరచుకున్న తమిళ హీరోలలో కార్తీ ముందు వరుసలో ఉంటారు. ఆయన నటించే ప్రతీ చిత్రాన్ని తెలుగులోనూ డబ్బింగ్ చేసి రిలీజ్ చేస్తూ వస్తున్నారు. సొంతంగా డబ్బింగ్ తో మన ప్రేక్షకులకు బాగా దగ్గరయ్యారు. 'యుగానికొక్కడు' 'ఆవారా' 'నా పేరు శివ' 'ఖాకీ' 'ఖైదీ' 'పొన్నియిన్ సెల్వన్' సినిమాలతో పాటుగా.. 'ఊపిరి' వంటి స్ట్రెయిట్ తెలుగు చిత్రంతో మంచి విజయాలు సాధించారు. కానీ తన కెరీర్ లో మైలురాయి మూవీ 'జపాన్' తీవ్ర నిరాశ పరిచింది. కోలీవుడ్హీరో కార్తీ నటించిన బ్లాక్ బస్టర్సినిమా 'సర్దార్'. డైరెక్టర్ పి.ఎస్. మిత్రన్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రాన్ని అన్నపూర్ణ స్టూడియోస్ బ్యానర్ పై అక్కినేని నాగార్జున తెలుగు ప్రేక్షకులకు అందించారు. తెలుగు తమిళ భాషల్లో ఘన విజయం సాధించిన ఈ స్పై థ్రిల్లర్కు సీక్వెల్ ఉంటుందని గతంలోనే మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. 'సర్దార్ 2' పేరుతో ఓ అనౌన్స్ మెంట్ వీడియోని కూడా రిలీజ్ చేసారు. అయితే తాజాగా ఈ మూవీ షూటింగ్ అప్డేట్ ను చిత్ర బృందం సోషల్ మీడియాలో పంచుకున్నారు. 'సర్దార్' చిత్రాన్ని రూపొందించిన పిఎస్ మిత్రన్ దర్శకత్వంలోనే 'సర్దార్ 2' తెరకెక్కనుంది. ప్రిన్స్ పిక్చర్స్ పతాకంపై ఎస్ లక్ష్మణ్కుమార్ భారీ బడ్జెట్ తో నిర్మించనున్నారు. ఈ సీక్వెల్ మూవీకి సంబంధించిన పూజా కార్యక్రమాలు ఇటీవలే జరిగాయని మేకర్స్ వెల్లడించారు. జూలై 15వ తేదీ నుంచి రెగ్యులర్ షూటింగ్ ప్రారంభం అవుతుందని, దీని కోసం చెన్నైలో భారీ సెట్ ను నిర్మించినట్లుగా తెలిపారు. ఈ సందర్భంగా పూజా సెర్మనీ ఫోటోలను షేర్ చేసారు. ఈ వేడుకలో హీరో కార్తీ తండ్రి శివ కుమార్ తో పాటుగా చిత్ర బృందం పాల్గొన్నారు.

# స్పీడ్ పెంచిన వెంకీ మామ



అదేంటో గాని ఈ మధ్యకాలంలో తెలుగు చిత్ర పరిశ్రమలో యంగ్ హీరోలతో పోల్చి చూస్తే సీనియర్ హీరోలే యమ స్పీడు పైన ఉన్నారు అని చెప్పాలి. వరుసగా సినిమాలు చేస్తున్నారు. ఒకే టైంలో ఏకంగా రెండు మూడు సినిమాలు షూటింగ్లలో పాల్గొంటూ తెగ స్పీడ్ పెంచేస్తూ ఉన్నారు అని చెప్పాలి. యంగ్ స్టార్ హీరోలు ఏడాదికి లేదా రెండేళ్లకి ఒక్క సినిమా చేస్తూ ఉంటే సీనియర్ హీరోలు మాత్రం ఒకే ఏడాది రెండు మూడు సినిమాలతో ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు రెడీ అవుతున్నారు. ఇక మొన్నటి వరకు కాస్త స్లోగా ఉన్నప్పటికీ ఇక ఇప్పుడు ఇలా స్పీడ్ పెంచేసిన హీరోల జాబితాలో చేరిపోయాడు మరో సీనియర్ హీరో వెంకటేష్. ప్రస్తుతం నందమూరి హీరో బాలకృష్ణ మెగాస్టార్చిరంజీవి వరుస సినిమాలతో బిజీ బిజీగా ఉండగా.. ఇక ఇప్పుడు అటు మరో సీనియర్ హీరోవెంకటేష్ కూడా ఇదే రూట్ లో వెళ్తున్నాడు. ప్రస్తుతం అనిల్ రావిపూడి తో ఒక సినిమా చేస్తున్నాడు అన్న విషయం తెలిసిందే. వీరిద్దరి కాంబినేషన్లో ముచ్చటగా మూడోసారి సినిమా తెరకెక్కుతూ ఉండడంతో.. ఈ సినిమాపై భారీ రేంజ్ లోనే అంచనాలు ఉన్నాయి అని చెప్పాలి. అయితే ఈ సినిమా ఇటీవల ప్రారంభం కాగా ఈ మూవీ షూటింగ్ జరుగుతున్న సమయంలోనే మరో డైరెక్టర్ ని లైన్ లో పెట్టేసాడట వెంకటేష్. ఓ యంగ్ డైరెక్టర్ తో సినిమా చేసేందుకు రెడీ అయ్యాడట. నీది నాది ఒకే కథ, రానా హీరోగా తెరకెక్కిన విరాట పర్వం లాంటి సినిమాలతో తన అభిరుచితో ప్రేక్షకులను మెప్పించగలిగాడు వేణు ఊడుగుల. ఇక ఇప్పుడు ఈ యంగ్ డైరెక్టర్ తో వెంకీ మామ మూవీ చేయబోతున్నాడట. ఇక ఈ మూవీ స్క్రిప్ట్ పనిలో ప్రస్తుతం బిజీగా ఉన్నాడట వేణు ఉడుగుల. మల్టీస్టారర్ కథాంశంతో ఈ సినిమా రూపం పొందుతుంది అన్నది తెలుస్తుంది. వెంకటేష్ తో పాటు మరో ఇద్దరు యువహీరోలు కూడా ఈ మూవీలో నటిస్తారని సమాచారం.

# స్ట్రాంగ్ మెసేజ్ ఇచ్చిన గంభీర్..



ప్రస్తుతం భారత క్రికెట్ లో ఎక్కడ చూసిన కూడా ఒకే విషయం గురించి చర్చ జరుగుతుంది. అదే గౌతమ్ గంభీర్ ఏం చేయబోతున్నాడు అని. సాధారణంగానే గౌతమ్ గంభీర్ ఎంతో దూకుడుగా ఉంటాడు అన్న విషయం తెలిసిందే. అయితే తన జట్టులో ఆటగాళ్ళు ఎవరైనా తప్పు చేస్తే వారిపై తన ఆగ్రహాన్ని చూపిస్తూ ఉంటాడు. అలాంటి గౌతమ్ గంభీర్ గతంలో ఐపీఎల్ లో ఆడుతున్న సమయంలో ఎంతో మంది ఆటగాళ్లతో వివాదాలు పెట్టుకోవడం కూడా చూసాం. చిన్నచిన్న కారణాలకే ఇలా వివాదాలు పెట్టుకుని ఎన్నోసార్లు వార్తల్లో నిలిచాడు. అలాంటి గంభీర్ ప్రస్తుతం టీమిండియా హెడ్ కోచ్ పదవీ బాధ్యతలు చేపట్టాడు. ఈ క్రమంలోనే ఈ బాధ్యతలు దక్కక ముందే బీసీసీఐ పెద్దల ముందు కొన్ని డిమాండ్లు కూడా ఉంచాడు. దీంతో హెడ్ కోచ్గా గౌతమ్ గంభీర్ జట్టులో ఎలాంటి మార్పులు తీసుకురాబోతున్నాడు. ఇక ఎవరి పట్ల కఠినంగా వ్యవహరించబోతున్నాడు అనే విషయంపై ప్రస్తుతం భారత క్రికెట్లో ఎక్కడ చూసినా చర్చ జరుగుతుంది. మరి ముఖ్యంగా టి20 ఫార్మాట్ కు రిటైర్మెంట్ ప్రకటించి మిగతా రెండు ఫార్మట్ లలో కొనసాగుతున్న సీనియర్లు జడేజా, విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మల విషయంలో అటు గౌతమ్ గంభీర్ ఎలా ఉంటుంది అనే విషయం హాట్ టాపిక్ గా మారింది. ఇలాంటి చర్చ జరుగుతున్న సమయంలో భారత జట్టులోని ఆటగాళ్ల అందరిని కూడా ఉద్దేశిస్తూ నూతన కోచ్ గౌతమ్ గంభీర్ అందరికీ ఒక స్ట్రాంగ్ మెసేజ్ ఇచ్చాడు అన్నది తెలుస్తోంది. అందరూ అన్ని ఫార్మాట్లు ఆడాల్సిందే అంటూ తేల్చి చెప్పాడట. టి20, వన్డేలు, టెస్ట్ ఫార్మాట్లకు వేరు వేరు ఆటగాళ్లను ఆడించే ఫార్ములా పై తనకు అస్సలు నమ్మకం లేదు అంటూ స్పష్టం చేశాడట గంభీర్. అయితే ఆటగాళ్లు గాయాల బారిన పడటం సహజమేనని.. అలాంటి ఆటగాళ్లు కోలుకొని మళ్లీ వచ్చిన తర్వాత మూడు ఫార్మాట్లలో కూడా ఆడాల్సిందే అని గౌతమ్ గంభీర్ ఒక స్ట్రాంగ్ మెసేజ్ ఇచ్చాడట. అయితే ప్రస్తుతం టెస్ట్ ఫార్మాట్ కు దూరంగా ఉంటున్న హార్దిక్ పాండ్యా కెరియర్ ప్రమాదంలో పడినట్లే అని కొంతమంది చర్చించుకుంటున్నారు.